క్లుప్తంగా

న్యాయం చేయాలని ఎమ్మెల్సీకి వినతి



భూదాతల తరఫున ఎమ్మెల్సీ రవిబాబుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

డుంబ్రిగుడ: ఏకలవ్య పాఠశాల నిర్మాణం కోసం భూములిచ్చిన దాతలకు న్యాయం చేయాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ టి.రాందాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబుకు నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. భూములిచ్చిన సమయంలో వారికి ఉపాధి,ఉద్యోగావకాశాల కల్పించేందుకు అధికారులు హామీ ఇచ్చి, ఇప్పటి వరకూ నెరవేర్చలేదని తెలిపారు. ఎమ్మెల్సీని కలిసి సమస్యను వివరించారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ కలిసిన నాయకుల్లో తుమ్‌నాథ్, పరశురామ ఉన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు



సూరిబాబు

కొయ్యూరు: ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే శిశుమరణాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుపై టీడీపీ నాయకురాలు గిడ్డి ఈశ్వరి ఆరోపణలు చేయడం సరికాదని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు అన్నారు.ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తే ఆరోపణలతో ఎదురుదాడికి దిగడం తగదన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ నీలవేణి

అనంతగిరి(అరకులోయటౌన్): అనంతగిరి పంచాయతీ తాడిగుడలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ శెట్టి నీలవేణి ఆదివారం భూమి పూజచేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు వెచ్చించి సీసీరోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దీసరి గంగరాజు, ఎంపీడీవో కుమార్, సర్పంచ్ సోమెలి రూతు తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలు రాజీనామా



రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకు అందజేస్తున్న ఝాన్సీరాణి

చింతపల్లి: మేజర్ పంచాయతీ చింతపల్లిలో 4 వార్డు సభ్యత్వానికి రీమల ఝాన్సీరాణి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసు వావుకు ఆదివారం అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. రాజీనామాను ఆమోదిస్తున్నట్టు ఎంపీడీవో ప్రకటించారు.

హ్యూమన్ రైట్స్ వాచ్ అధ్యక్షుడికి పురస్కారం



విజయవాడలో అవార్డు అందుకుంటున్న బాలు అక్కిస

రంపచోడవరం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో జరిగిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడే బాలు అక్కిసకు సేవా రత్న అవార్డును ఇండియన్ యాక్ట్ అవేర్‌నెస్ అనే సంస్థ అందజేసింది. ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా పలు రాష్ట్రాల్లో మానవ హక్కులు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించడంతో ఈ అవార్డు ప్రకటించారు.



జి.మాడుగులలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ రాజ్‌కుమార్



ముంచంగిపుట్టులో జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో శ్రీసాయిహర్ష,అధికారులు,నేతలు



అరకులోయి హైస్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న హెచ్‌ఎం మోహనరావు



కూనవరం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఏపీవో శ్రీకాంత్



జెండా వందనం కార్యక్రమంలో గిరిజన మహిళలతో సీలేరు ఎస్‌ఐ రవీంద్రనాథ్

మదినిండా.. మువ్వన్నెల జెండా

ఘనంగా గణతంత్ర వేడుకలు

మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాజ్యాంగస్ఫూర్తిని మదినిండా నింపుకొని అధికారులు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



చింతూరులో సబ్ డివిజన్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా



అనంతగిరిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో కుమార్, ఎంపీపీ నీలవేణి తదితరులు

సాక్షి,పాడేరు: జిల్లా కేంద్రం పాడేరులో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జేసీ అభిషేక్‌గౌడ, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అమిత్‌బర్దర్,సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ సౌర్యమన్‌పటేల్,అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి,జీసీసీ డీఎం కార్యాలయంలో డీఎంసింహాచలం,మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి,జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వమిత్ర,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో పి.బ్రహ్మాజీరావు,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ త్రినాథనాయుడు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డేవిడ్,సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో ఝాన్సీరాణి,పాడేరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

చింతూరు: స్థానిక పోలీసు సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, అటవీ కార్యాలయం వద్ద డీఎఫ్‌వో బబిత జాతీయ జెండా ఎగురవేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాల వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో డివిజన్లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించినసాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర వేడుకల సందర్భంగా చింతూరు డివిజన్లోని వివిధప్రభుత్వ శాఖలకు చెందిన 200 మంది సిబ్బంది ప్రశంసాపత్రాలుఅందుకున్నారు.

కూనవరం: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో శ్రీకాంత్, ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ కార్యాలయంవద్ద ఎఫ్‌ఆర్ ఎం.కరుణాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాల, ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపాళ్లు జెండా ఎగురు వేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, కూనవరం ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, వైస్‌ఎంపీపీ బందారు సాంబశివరావు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ జెండా ఎగురవేశారు. ఎంపీపీ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ గొర్ల బాలాజీ బాబు, పరిపాలన అధికారి రత్నకుమారి,ఉపాధ్యక్షులు, సీనియర్ సహాయకులు ఆనంద్, జూనియర్ సహాయకులు కిరణ్, రేచల్, మనస్విని, డాక్టర్ సాందీప్ తూతిక, శైలజ, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ ముజీబ్



చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి



జి.మాడుగుల పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ షణ్ముఖరావు

చింతపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, జీసీసీ కార్యాలయంలో డీఎం దేవరాజ్,పోలీస్ స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినిత డింక్లే,ఏరియా ఆస్పత్రిలో సూపరింటిండెంట్ డాక్టర్ జి.ప్రభావతి,అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ అప్పారావు,డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి జయభారతి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోరాబు అనూషదేవి, ఎంఈవోలు ప్రసాద్,బోడంనాయుడు,ఎ సర్పంచులు ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ శారద,కో ఆప్షన్ సభ్యుడు నాజర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్, సీఆర్‌పీఎఫ్ 198బిన్ క్యాంప్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ షణ్ముఖరావు, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్, స్థానిక సచివాలయంలో సర్పంచ్ కిముడు రాంబాబు, సొలబం సచివాలయంలో సర్పంచ్ ఐసరం హనుమంతరావు, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ పారయ్య, గురుకుల పాఠశాలలో వేణుగోపాలరావు, ఇతర సచివాలయాల్లో సర్పంచ్‌లు,ఆశ్రమ పాఠ శాలలో హెచ్ఎంలు జాతీయ జెండా ఎగుర వేశారు.

కొయ్యూరు: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ , ఎంఈవో రాంబాబు, సీడీపీవో విజయకుమారి,వెలుగు ఏపీఎం సాధన పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో సీఐ వెంకటరమణ,ఎస్‌ఐలు కిషోర్ వర్మ, శంకర్ రావు,డౌనూరు ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం ప్రభుదాస్,కొయ్యూరులో హెచ్‌ఎంలు గాంధీ,గోపాలం, భక్త వత్సలమూర్తి, బాలా మురళీకృష్ణ,గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ నాయుడు,కళాశాలలో ప్రిన్సిపాల్ జగన్నాథరావు, పెదమాకవరం, నడింపాలెం,రావణాపల్లి,వైఎస్ పాకల,చిట్టింపాడు, కొమ్మికలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు జెండా ఎగురవేశారు.

సీలేరు: జీకే వీధి మండలం సీలేరులో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక డీఏవీ పాఠశాలలో జెన్‌కో ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుర్జో, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు, కాన్వెంట్‌లో హెడ్ మాస్టర్ ఇస్మాయిల్, గాంధీబొమ్మ సెంటరు వద్ద ఎంపీటీసీ సాంబమూర్తి, స్థానిక హైస్కూల్‌లో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.వి. కాశేశ్వరరావు, జల విద్యుత్ కేంద్రంలో డీఈ రాజేంద్రప్రసాద్, గురుకుల బాలుర పాఠశాలో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు జెండా ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ రవీంద్రనాథ్ గిరిజన మహిళలచే జెండా ఎగుర వేయించారు.

అరకులోయటౌన్: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అరకులోయ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎల్.హిమగిరి, ఏపీఎస్పీ ఆర్‌ఎస్‌ఐ కృష్ణమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.వి.వి.ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.మోహనరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంపీటీసీలు దురియా ఆనంద్ కుమార్, శత్రుఘ్న, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కమిడి అశోక్, నరసింహమూర్తి, ఎంఈవో త్రినాథరావు, హెచ్‌ఎం ఎల్.బి. దయానిధి, నాయకులు ఒలేసి బాబురావు, చటారి సాయిబాబా, పి. చినస్వామి, భగత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాలు ,గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నర్సమ్మ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీసాయిహర్ష,సీఆర్‌పీఎఫ్ బేస్‌క్యాంప్,పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ డీఎస్పీలు జాతీయ జెండాను ఎగుర వేశారు.ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన ఒనకఢిల్లీలో బీఎస్‌ఎఫ్ బలగాలు గణతంత్ర వేడుకలు నిర్వహించాయి.ఈ కార్యక్రమాలలో ఎంపీపీ సీతమ్మ,వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు,ఎంఈవో కృష్ణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): స్థానిక ఎంపీడీవో కార్యలయంలో ఎంపీడీవో కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వివిధ శాఖల అధికారులు, ఎంఈవో, తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యలయాల్లో జెండా ఎగురవేశారు.

పెదబయలు: మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రంగారావు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముంచంగిపుట్టు, పెదబయలు ఏకలవ్య పాఠశాలల్లో, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

డుంబ్రిగుడ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పి.రాంబాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కృష్ణారావు, కండ్రుమ్ యూపీలో హెచ్‌ఎం సంజీవ్‌రావు, కేజీబీవీలో ప్రిన్సిపాల్ కె.భవాని తదితరులు జెండాను ఆవిష్కరించారు.



ఐటీడీఏ పీవో అపూర్వభరత్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అటవీశాఖ ఉద్యోగి



రాజవొమ్మంగి గిరిజనసంక్షేమ గిరిజన బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల విన్యాసం



ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



చింతూరులో సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



చింతూరు ఐటీడీఏ పీవో చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యుత్‌శాఖ ఏఈ రాజ్‌కపూర్



సచివాలయ ఉద్యోగి మనోజ్‌కు ప్రశంసా పత్రం అందిస్తున్న ఎంపీడీవో శ్రీసాయిహర్ష,ఎంపీపీ సీతమ్మ



ప్రశంసా పత్రం అందుకుంటున్న రాజవొమ్మంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మ

కూనవరం: ఉత్తమ సేవలందించిన మండలంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. స్థానిక ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్ పాడేరులో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ బర్దర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. విద్యుత్‌శాఖ ఏఈ రాజ్‌కుమార్ చింతూరు ఐటీడీఏ అపూర్వభరత్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఐటీడీఏపీవో చేతుల మీదుగా కూటూరు, చినార్కూరు సచివాలయం కార్యదర్శులు శ్రీనివాసరావు, శివమణికంత, కోతులగుట్ట సీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రజ్వల, కూటూరు పీహెచ్‌సీ డాక్టర్ విజ్ఞ, తహసీల్దార్ కార్యాలయం వీఆర్‌వో పిట్టల వెంకన్న, డీజీ అసిస్టెంట్ కె.శ్రీకాంత్, కూనవరం పీహెచ్‌సీ నుంచి ఎంఎల్‌హెచ్‌పీ శివ జ్యోతి, మెట్టరామవరం ఆశా వర్కర్ ముత్తమ్మ, 108 పైలెట్ వెంకట్ తదితరులు పురస్కారాలు అందుకున్నారు.

అంకిత భావంతో పనిచేయాలి

ముంచంగిపుట్టు: ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని ఎంపీడీవో ఎం.శ్రీసాయిహర్ష అన్నారు. ఉత్తమసేవలందించిన మండలంలోని పది మంది ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ప్రశంసాపత్రాలు అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత నిబద్ధతతో పని చేయాలన్నారు. ఎంపీపీ సీతమ్మ,వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంఈవో కృష్ణమూర్తి,నేతలు పాల్గొన్నారు. కిలగాడ పీహెచ్‌సీ వైద్యాధికారి పి.శిరీష కలెక్టర్ నుంచి పురస్కారం అందుకున్నారు.

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, జడ్డంగి ఎస్‌ఐ చినబాబు పాడేరులో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దన్ చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు. రంపచోడవరంలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్‌కలెక్టర్ కల్పశ్రీ, ఎమ్మెల్యే శిరీషదేవి చేతుల మీదుగా రాజవొమ్మంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుష్మ, 108 ఈఎంటీ చిట్టిబాబు, ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పురస్కారాలు అందుకున్నారు.

గిరిజన సంస్కృతి ఉత్సవాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న సురేంద్ర

అరకులోయటౌన్: గిరిజన ప్రాంతంలో థింసా, గిరిజన సంస్కృతి ఉత్సవాలు నిర్వహించాలని, పర్యాటకుల కోసం రూ.కోట్లు ఖర్చు పెట్టి అరకులోయ చలి ఉత్సవాలు నిర్వహించడం ప్రజాధనం వృథా చేయడమేనని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వసతి గృహాల్లో విద్యార్థులకు చలికాలంలో రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేయని ప్రభుత్వం చలి ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. జిల్లాలోని బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవనం, కొత్తపల్లి జలపాతం, జలవిహారిలకు వచ్చే ఆదాయంలో గిరిజన ప్రాంత అభివృద్ధికి 25 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా టూరిజానికి రూ. 20 కోట్ల ఆదాయం వస్తోందని, టూరిజం ఆదాయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని, టూరిజం శాఖలో ఉద్యోగాలను శత శాతం గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏపీజీఎస్ నాయకులు ఎస్.ధర్మన్న పడాల్, బుజ్జిబాబు, చిట్టిబాబు, బొజ్జయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వరప్రసాద్, భీమ్ సుందర్, వంపూరి గంగులయ్య

జి.మాడుగుల: మండలంలోని నుర్మతి పంచాయతీ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక సంక్షేమ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని విశాఖపట్నం ఆహార, మానసిక శాస్త్రవేత్త ఎ.బి. ఎం.కె. వరప్రసాద్, బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ సిహెచ్ భీమ్ సుందర్,జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరి గంగులయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ట్రస్టు చైర్మన్ బాలంపడాల్, నుర్మతి సర్పంచ్ తల్లె సూరిబాబు, వైస్ సర్పంచ్ వరలక్ష్మి, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సామాజిక సంక్షేమ, ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు జీలుగుల సత్యనారాయణ, అధ్యక్షుడు కోడి రామ్ సాగర్, ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విధిగా హెల్మెట్లు ధరించాలి

చింతపల్లి: ద్విచక్రవాహన చోదకులు విధిగా హెల్మెట్లు ధరించాలని స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వరరావు అన్నారు.రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్‌ఐ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకూ ఈ ర్యాలీ సాగింది.అనంతరం ఎస్‌ఐ మాట్లాడతూ ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్లు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ పి.నాగేశ్వరరావు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



చింతపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు